ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 137 శుక్రవారం 06-6-2025


- టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్, రఫెల్ మాతృసంస్థ డసో మధ్య ఒప్పందం
- హైదరాబాద్లో అత్యాధునిక తయారీ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకారం
- ఏడాదికి రెండు ఫ్యూజ్లేజ్ల తయారీ
- ఫ్రాన్స్ వెలుపల రఫెల్ విడిభాగాల తయారీ ఇదే తొలిసారి

## రఫెల్ బాడీ..
# ఇక్కడే తయారీ

**హైదరాబాద్: ఆపరేషన్ సిందూర్ త ర్వా త భారత డిఫెన్స్ రంగంలో పెద్ద మార్పులు వస్తున్నా యి. ఇప్పటికే అనేక దేశాల నుంచి ఇండియన్ డిఫెన్స్ సంస్థలకు ఆర్డర్లు వస్తుండగా రఫెల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసో ఏవియేషన్ హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తి కేం ద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తు న్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్, ఫ్రాన్స్కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరిం ది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్లో తయారు చేయాలని ఈ రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందమే ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. భారత అమ్ములపొదిలో చేరిన రఫేల్ యుద్ధ విమానాలు ఎంత శక్తివంతమైనవో మనందరికీ తెలిసిందే. మరికొన్ని రఫేల్స్ ఫ్రాన్స్ నుంచి అందాల్సి ఉంది. అయితే, తాజాగా మేక్ ఇన్ ఇండియాలో తాము కూడా భాగస్వామి గా కావాలని నిర్ణయించిన డసో ఏవియేషన్స్ సంస్థ టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ తో ఈ ఒప్పందం కుదుర్చుకుంది.**



దీని కింద హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటీలో కంపెనీ రఫెల్ యుద్ధ విమానాల 'ఫ్యూజ్లేజ్'ల (విమానం ప్రధాన బాడీ) తయారీకి ముందుకొచ్చింది. మ్నె ద టి సారిగా డసో ఏవియేషన్ రఫెల్ యుద్ధ విమానాల 'ఫ్యూజ్లేజ్'లను ఫ్రాన్స్ బయట తయారు చేయాలనుకోవటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. టాటాలతో జరిగిన ఒప్పందం ప్రకారం టాటా అడ్వానస్డ్ అత్యాధునిక ఉత్పత్తి కర్మాగారాన్ని హైదరాబాద్లో ఏర్పాటు చేయనుంది. ఇక్కడ రఫెల్ యుద్ధ విమానాలకు సంబంధించిన కీలకమై న స్ట్రక్చరల్ భాగాలను తయారు చేయనున్నారు. ప్రధానం గా యుద్ధ విమానానికి సంబంధించిన బాడీ మధ్య భాగం, వెనుక భాగం, ముందు భాగం హైదరాబాద్లో నిర్మిస్తారు. 2028 నాటికి ఈ అసెంబ్లింగ్ లైన్ అందుబాటులోకి వ స్తుందని డసాల్ట్ ప్రకటించింది. దీని నుంచి నెలకు రెండు 'ఫ్యూజ్లేజ్'లను డెలివరీ చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే టాటాలు బోయింగ్ విమానాలకు సంబంధించిన బాడీలను హైదరాబాద్ ఫెసిలిటీలో తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత పరిణామాలు భారత ఏరోస్పేస్ రంగంలో కొత్త చరిత్రకు ప్రారంభమని టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ అధికారులు పేర్కొంటున్నారు. పైగా టాటా సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా నమ్మకాన్ని పెంచుతోందని వారంటున్నారు. ప్రస్తుతం భారత వైమానిక దళంలో 36 రఫెల్ జెట్ విమానాలు దేశ భద్రత సేవల్లో కొనసాగుతున్న తరుణంలో ఈ డీల్ రావటం విశేషం. ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుంది: సిఎండిభారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ లిమిటెట్ సిఎండి సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ ఎయిర్ బస్, బో యింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది. మరోవైపు యుద్ధ విమానాల తయారీ దిశగా హైదరాబాద్ పరిశ్రమలు ముందడుగు వే శాయి. తేజస్ మార్క్-1ఏలో 5 భాగాలు ఉంటే అందులో మధ్య భాగా న్ని హైదరాబాద్లోని వెమ్ టెక్నాలజీస్ డెవలప్ చేసింది. ప్రస్తుతం మ రింత అధునాతన తేజస్ మార్క్-1ఏ కి మధ్య భాగాన్ని సిద్ధం చేశారు. మొదటి ఉత్పత్తిని మే 30న హెచ్ఏఎల్కి అందజేశారు.



# ఉద్యోగుల డీఏ పెంపు

- రోడ్ల అభివృద్ధి,
- మెట్రో విస్తరణకు భారీ నిధుల కేటాయింపు

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదవీవిరమించిన ఉద్యోగులకు శు భవార్త. ఈరోజు జరిగిన కేబినెట్ మీటింగ్ లో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల నేపథ్యంలో ఉద్యోగులకు రెండు విడతల డీఏ (డియర్నెస్ అలౌయెన్స్) పెంపును మంజూరు చేసింది. ఇదే కాక, రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసింది. దాంతో, హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2%దీ%కు కూడా ఆమోదం తెలిపింది. రెండు విడతల డీఏ పెంపు %-% బకాయిలు 28 ఇన్స్టాల్మెంట్ లో చెల్లింపురాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదవీవిరమించిన ఉద్యోగులకు రెండు డీఏ (డియర్నెస్ అలౌయెన్స్) పెంపులను మంజూరు చేసింది. ఈ పెంపుల్లో ఒకటి తక్షణమే అమల్లోకి రానుండగా.. రెండవ డీఏ పెంపు వచ్చే ఏడాది ఏప్రిల్లో అమలు చేయనున్నారు. 2023 జనవరి 1 నుంచి పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలను 28 వాయిదాలలో చెల్లించనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన, ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల వివరాలు క్యాబినెట్కి తెలియజేశారు. ఉద్యోగుల 57 డిమాండ్లను మే 6న ఏర్పాటైన అధికారుల కమిటీ సమీక్షించి నివేదిక సమర్పించింది. వాటిలో

మిగతా 2లో



# నేలకొరిగిన మరో అగ్రనేత

- ఛత్తీస్గఢ్లోని బీజాపూర్లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి ఆయన పూర్తి పేరు తెంటు
- లక్ష్మీనరసింహాచలం స్వస్థలం ఏలూరు జిల్లా ప్రగడవరం 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర
- 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో పాల్గొన్న సుధాకర్

2లో

# రెండు డిఏలకు ఓకే



**హైదరాబాద్ :** రెండు డిఏలను ఉ ద్యోగులకు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని, ఒక డిఏను ఇప్పుడు మరో డిఏను ఆరునెలల తరువా త చెల్లించాలని నిర్ణయించినట్టు ఉద్యోగుల డిమాండ్లపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం గురువారం సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆర్థికభారం పడకుండా ఉద్యోగుల డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇందులో ప్రధానంగా డిఏల చెల్లింపులతో పాటు ఉద్యోగుల ఆరోగ్య సమస్యలపై ఒక ట్రస్ట్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ట్టు ఆయన పేర్కొన్నారు. ఈ ట్రస్టుకు సిఎస్ చైర్మన్గా ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఉద్యోగికి హెల్త్కా ర్డు ఇవ్వాలని దానికి సంబంధించి ప్రతినెలా రూ. 500లు చెల్లించడంతో పాటు దానికితోడు ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని వాటాగా చెల్లిస్తుందని ఆయ న తెలిపారు. అలాగే, ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి ఇకనుంచి ప్రతినెలా రూ. 700 కోట్లకు

మిగతా 2లో



2లో

## మంత్రివర్గ సమావేశానికి ముందు కళ్లు తిరిగి పడిపోయిన -మంత్రి కొండా

## బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెడుతున్న సిఎం: హరీష్ రావు



2లో



# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

**స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క**

హైదరాబాద్ : బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చే స్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కో సం నిపుణులతో

మిగితా 2లో

# రెండు డిఏలకు ఓకే

తగ్గకుండా చెల్లించాలని కూడా కేబినెట్ నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.వివిధ హెచ్‌ఓడిల్లో పనిచేసే ఉద్యోగులకు సచివాలయంలో 12.5 శాతం కోటాను అమలు చేయాలని ఉద్యోగుల చేసిన డిమాండ్‌కు మంత్రివర్గం సానుకూలత వ్యక్తం చేసినట్టు ఆ యన తెలిపారు. ఉద్యోగి మెడికల్ ఇన్‌వాల్‌డేషన్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, రిటైర్ అయిన వారిని మళ్లీ రిక్రూట్‌మెంట్ చేయకూడదని ఉద్యోగ సంఘాలు చేసిన డిమాండ్‌కు కేబినెట్ అంగీకరించిందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల పనితీరును బట్టి వాటికి గ్రేడింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్టు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి డిపిసిలను రెగ్యులర్‌గా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన ఉద్యోగులను ఎన్నికలు ముగియగానే తిరిగి వారి యధాస్థానాలకు పంపించాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకా లు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చామని దీంతోపాటు నర్సింగ్ డైరెక్టర్ కావాలని ఉద్యోగ సంఘాలు అడిగారని దానిని కూడా ఆమోదించినట్టుగా ఆయన తెలిపారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ వారి యధాస్థానాలకు పంపించాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు.జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చామని దీంతోపాటు నర్సింగ్ డైరెక్టర్ కావాలని ఉద్యోగ సంఘాలు అడిగారని దానిని కూడా ఆమోదించినట్టుగా ఆయన తెలిపారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను రూ.2 లక్షలకు పెంచాలని నిర్ణయించామని, అద్దె వాహనాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు వాటి అద్దెను ఖరారు చేయబోతున్నామని ఆయన తెలిపారు. జిఓ 317ను పునః పరిశీలిస్తామని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెంలో ఏర్పాటు చేయబోమే ఎర్త్ సైనెన్స్ యూనివర్శిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించినట్టు కేబినెట్ నిర్ణయించిందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా అమలు కోసం రూ.38.5 కోట్లను స్త్రీనిధికి కేటాయించాలని కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించకుండా నేరుగా స్త్రీనిధి ద్వారా 385 బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం అందించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రోడ్లను అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని ఆయన తెలిపారు. హ్యామ్ విధానంలో అన్ని నియోజకవర్గాల్లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు.పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.16,780 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్లకు రూ.16,414 కోట్లుపంచాయతీరాజ్ శాఖ పరిధిలో 7,947 కిలోమీటర్లు, ఆర్ అండ్ బి పరిధిలో 5,190 కిలోమీటర్లు మొత్తంగా 13,037 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.16,780 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్లకు రూ.16,414 కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు.

ఈ విధానంలో చేపట్టే రోడ్ల నిర్వహణ బాధ్యత 15 సంవత్సరాల పాటు వాటిని చేపట్టిన ఏజెన్సీలపైనే ఉంటుందని ఆయన తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం ఒక యూనిట్‌గా ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో ప్యాకేజీగా విభజించి అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్టు కింద 86.1 కిలోమీటర్‌కు రూ.19,579 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేబినెట్ నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఇందులో కారిడార్ 1లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కి.మీలు, కారిడార్ 2 కింద జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీలు, కారిడార్ 3 కింద జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీల నిర్మాణం చేపట్టబోతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# ఉద్యోగుల డీఏ పెంపు

పలు డిమాండ్లను ఆమోదించగా, మిగతావాటిపై మరింత సమీక్షకు తీర్మానం చేయడం జరిగింది.ఉద్యోగుల బకాయిలు చెల్లింపును వ్యవస్థబద్ధంగా అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున బకాయిల చెల్లింపులు జరపనుంది.ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా హెల్త్ కేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో అధికారులు, సంఘ ప్రతినిధులు ట్రస్టీలుగా ఉంటారు. ఈ ట్రస్ట్ ద్వారా ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నారుప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే, రాష్ట్ర స్థాయి వైద్య అంగవైకల్య కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. జాయింట్ స్టేట్ కౌన్సిల్, ఇతర ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వనున్నారు. %+ూ% 317 పరిధిలో కొత్త కేటగిరీలను చేర్చనున్నారు.ఖమ్మం జిల్లాకొతగూడెంలో ఉన్న తెలంగాణ ఎర్త్ సైన్సెస్ యూనివర్శిటీకి భారత మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ పేరును పెట్టనున్నారు.హైబ్రిడ్ అన్నుయిటీ మోడల్ (%నూవీ%) ద్వారా 13,137 కి.మీ రోడ్ల అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 7,947 కి.మీ పంచాయతీరాజ్ రోడ్లకు రూ.16,780 కోట్లు, 5,190 కి.మీ ఆర్%ఁ%బి రోడ్లకు రూ.16,414 కోట్లు ఖర్చు చేయనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాలు లేదా గత జిల్లాల ఆధారంగా రోడ్ ప్యాకేజీలు రూపొందించనున్నారు. నిర్మాణానికి రెండు సంవత్సరాలు, నిర్వహణకు 15 సంవత్సరాల పాటు బాధ్యత వహించాల్సి ఉంటుంది

హైదరాబాద్ మెట్రో ఫేజ్%-2దీ% విస్తరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇది మొత్తం 86.1 కి.మీ పొడవున సాగనుంది. ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.19,579 కోట్లు ఉండగా, కేంద్ర%-%రాష్ట్ర భాగస్వామ్యంతో ఈ మెట్రో విస్తరణను చేపట్టనున్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన తెలంగాణ సీఎంవో కార్యాలయం ద్వారా ఒక సందేశం విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే అదే మనలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ ప్రధానాంశమైన ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు కట్టుబడి ఉందామని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించే ప్రతిజ్ఞ తీసుకుందామని పిలుపునిచ్చారు. సహజ వనరుల సంపదను రాబోయే తరాలకు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ ధృక్పథమని పేర్కొన్నారు.

చెట్లను పెంచి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.. మన ఆరోగ్యమే కాదు, మన భవిష్యత్ తరాల సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు వేద్దాం.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం.. అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాగా, వర్షాకాలం మొదలవుతున్న నేపథ్యంలో కొత్తగా చెట్లు నాటే వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది మరింత పెద్ద ఎత్తున వన మహోత్సవం చేపట్టబోతున్నారు.

# నేలకొరిగిన మరో అగ్రనేత


మావోయిస్టు పార్టీకి ఎదరుదెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రనేత, కేంద్రకమిటీ సభ్యులు సుధాకర్ అలియాస్ సింహాచలం గౌతమ్ గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెల రోజులలోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తెంటు సింహాచలం మృతి చెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి , బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం.గత 35 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ.కోటి రూపాయల రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి టైగర్ రిజర్వ్ మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందడంతో బీజాపూర్ జిల్లాకు చెందిన డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఎన్‌డిఎఫ్, కోబ్రా దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు- మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం.

**ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేందర్ యాదవ్**

బీజాపూర్ ఎస్‌పి డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించారు. సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటనను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం.

# బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెడుతున్న సిఎం: హరీష్ రావు

తనకు నచ్చిన బడాబాబుల కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే భాధ్యతను సిఎం భుజాన వేసుకోవడంతో రైతులపై తరచుగా ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు మండిపడ్డారు. జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లతో పాటు పోలీసులు కూడా రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం అని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే రేవంత్ రెడ్డి తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా..? అని ప్రశ్నించారు. పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మంది రిమాండ్‌కి పంపించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని రేవంత్ సర్కారుని ప్రశ్నిస్తున్నానని అన్నారు.కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగాయని మండిపడ్డారు. లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదని చెప్పారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్‌లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారు%ొా% రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టారని



చెప్పారు. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించారని, సూర్యాపేట జిల్లా చిలకలూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించారని, ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఏర్వచింతలో రైతులపై కేసులు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ అంటూ సిఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. రైతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతున్నారని ఆరోపించారు. రైతులను కొట్టు కమిషన్లు పట్టు అనే విధంగా సాగుతుంది రేవంత్‌రెడ్డి పాలన అని విమర్శించారు. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

**కాళేశ్వరం కమిషన్ విచారణ..9న హరీష్ రావు, 11న కెసిఆర్ హాజరు**

%కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే.విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు.ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు.అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊ యలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.

## అమ్మాయిను వేధిస్తే సంఘ బహిష్కరణ

ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు.ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు.అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊ యలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.

## మంత్రివర్గ సమావేశానికి ముందు కళ్లు తిరిగి పడిపోయిన మంత్రి కొండా

సచివాలయంలోని కేబినెట్ హాల్ వద్ద గురువారం మధ్యాహ్నం కీలక ఘటన చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖ కళ్లు తిరిగి పడిపోవడంతో అక్కడ ఉన్నవారంతా కాసేపు ఆందోళనకు లోనయ్యారు. అప్పటికే మంత్రివర్గ సమావేశం ప్రారంభమవుతున్న సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. వెంటనే అక్కడే హుటాహుటీన అక్కడకు చేరిన వైద్య బృందం ఆమెకు ప్రాథమిక వైద్యం అందించారు. మెడికల్ పరీక్షల అనంతరం వైద్యులు మంత్రి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ప్రకటించారు. లో బిపి కారణంగానే ఈ సమస్య తలెత్తినట్లు డాక్టర్లు తెలిపారు. తక్షణమే ఇంజెక్షన్ ఇచ్చి, కొంత సమయం విశ్రాంతి తీసుకోవాలని ఆమెకు సూచించారు. కేబినెట్ సమావేశానికి హాజరై ఉన్న సమయంలో ఈ తాత్కాలిక అస్వస్థత కలిగినప్పటికీ, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగ్గా ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి. మంత్రి సురేఖకు తిరిగి పూర్తిస్థాయి విశ్రాంతి కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## తెలంగాణవ్యాప్తంగా బీమాను అందుబాటులోకి తెచ్చిన ఎస్‌బీఐ లైఫ్




అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, తెలంగాణలో కొత్త బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలోని వినియోగదారులకు బీమాను మరింత అందుబాటులోకి తెచ్చింది. కేవలం జీవితాలకే కాకుండా జీవనోపాధులకు కూడా భద్రత కల్పించే అవసర-ఆధారిత బీమా పథకాలతో అందరికీ సాధికారత కల్పించాలన్న కంపెనీ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ పద్మారావునగర్, వాకర్ టౌన్ బజ్జూరి ప్లాజా 4వ అంతస్థు లో ఏర్పాటైన కొత్త శాఖను ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ రీజనల్ డైరెక్టర్ %వీతీ%. అభిషేక్ కర్ మజుందార్ ప్రారంభించారు. ఆర్‌ఎం ఏజెన్సీ పి. వంశీధర్ రెడ్డిబీ బి. సాయి బాబా మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'2047 నాటికి అందరికీ బీమా" కల్పించాలన్న భారత బీమా రంగ నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ లక్ష్య సాధనకు ఈ వ్యూహాత్మక విస్తరణ తోడ్పడనుంది. అర్బన్, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోనూ భౌతికంగా శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా బీమా భద్రతపరమైన అంతరాలను తగ్గించడం, వివిధ వర్గాల్లో ఆర్థిక సన్నద్ధత మరియు రిస్కులను అధిగమించే సామర్థ్యాలను పెంపొందించాలనేది ఎస్‌బీఐ లైఫ్ లక్ష్యం. ఎస్‌బీఐ లైఫ్‌కి తెలంగాణవ్యాప్తంగా 55 శాఖల విస్తృతమైన నెట్‌వర్క్ ఉంది. ప్రతి కస్టమరుకు నిరాటంకమైన, విశ్వసనీయమైన అనుభూతిని అందించేలా, కొత్తగా ఏర్పాటు చేసిన శాఖలో పాలసీల జారీ మరియు సర్వీసింగ్, ప్రీమియం రెన్యువల్స్, క్లెయిమ్స్ కోసం ప్రత్యేక సపోర్ట్ సహా పూర్తి సర్వీసులు అందుబాటులో ఉంటాయి.వ్యక్తులు, కుటుంబాలు సురక్షితంగా, ఆత్మవిశ్వాసంతో జీవించడంలో తోడ్పాటు అందించాలన్న లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ ఎస్‌బీఐ లైఫ్, వృద్ధి బాటలో పురోగమిస్తోంది. ప్రియమైన వారి అవసరాలు, ఆకాంక్షలకు భద్రత కల్పిస్తూ, తమ కలలను సాకారం చేసుకునేలా ప్రజలకు సాధికారత కల్పిస్తోంది. ఈ విస్తరణనేది భౌగోళికపరమైన మైలురాయి మాత్రమే కాకుండా, జీవితంలో కీలక సమయాల్లో విశ్వసనీయ భాగస్వామిగా ఎస్‌బీఐ లైఫ్ పోషించే పాత్రను కూడా పునరుద్ఘాటిస్తుంది.

## చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట సుమోటోగా స్వీకరించిన హైకోర్టు




బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట ఘటనపై హైకోర్టు విచారణ కొనసాగుతుంది. ఈ ఘటనను కర్నాటక హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. మధ్యాహ్నం 2:30 గంటలకు హైకోర్టులో విచారణ జరుగుతోంది. అన్ని వివరాలతో నివేదికఇవ్వాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశించింది. చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాటకు దారితీసిన కారణాలపై ఇంకా పోలీసులు స్పష్టతకు రాలేదు. ఊహించని ఘటనలో 11మంది చనిపోయారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధ్యులు ఎవరో ఎఫ్‌ఐఆర్‌లో పోలీసులు ప్రస్తావించలేదు. విషాద ఘటనపై 15 రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పోలీసులకు ఆదేశించారు. 18 సంవత్సరాల తరువాత ఐపిఎల్ కప్ సాధించడంతో ఆర్‌సిబి జట్టు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించడంతో చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట జరగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా 50 మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.

## డికె శివకుమార్‌ను అరెస్ట్ చేయాలి: కేంద్ర మంత్రి

%బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సర్కార్ చేతకాని తనంతో ఈ ఘటన చోటుచేసుకుందని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఈ ఘటనపై గురువారం కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. కనీస భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ దురుదృష్టకర ఘటనకు బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ ఘటనలో డిప్యూటి సిఎం డికె శివకుమార్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. థియేటర్ తొక్కిసలాటలో ఒకరు చనిపోతేనే హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు కదా?.. అక్కడా ఉన్నది మీ ప్రభుత్వమే కదా? అని కేంద్రమంత్రి అన్నారు.

# మొక్కలు నటుదాం పర్యావరణాన్నీ కాపాడుదాం: నాయి కోటి పవన్ కుమార్



**కొత్తపేట్: జూన్ 5ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ%శీ% సందర్భంగా, కొత్తపేట డివిజన్ న్యూ నాగోల్ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి , ఠాకూర్ అశ్విన్ సింగ్, సాయినాథ్ గౌడ్, కాట విజయ గౌడ్, యు రామకృష్ణ, తోట మహేందర్ యాదవ్, రాకేష్ యాదవ్, లావణ్య , నరసింహ, శివనేత, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవం లో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్



**కూకట్పల్లి. ఈరోజు తెలంగాణ. జూన్ 5** కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ - వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు పులి గోళ్ళ శ్రీనివాస్ యాదవ్, ఏడుకొండలు, శ్రీనివాస్,ప్రకాష్, ముకుంద రామారావు గారి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ బండి రమేష్ గారు శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక మహోత్సవ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మోయునుద్దిన్, నరసింహ యాదవ్, మస్తాన్ రెడ్డి ,కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవి ముదిరాజ్ ,సతీష్ రెడ్డి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వండి

**- ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన మే నెల వేతనం వెంటనే చెల్లించి ,పెండింగులో ఉన్న 7నెలల పి ఆర్ సి డబ్బులు చెల్లించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**



**ఆసిఫాబాద్ జిల్లా. ఈరోజు తెలంగాణ. జూన్ 5** ఎన్ హెచ్ ఎం లో కాంట్రాక్ట్ %డ% ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున సుమారు 17541 మంది ఉద్యోగులు 78 రకాల క్యాడర్లలో పనిచేస్తున్నారని వీరందరికీ పెండింగ్లో ఉన్న పిఆర్సి డబ్బులను వెంటనే చెల్లించి మే-నెల జీతం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.ఈరోజు అనగా గురువారం రోజున కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిఎంహెచ్వో కార్యాలయంలోని సూపర్డెంట్ గారికి షఫియోద్దీన్ గారికి ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం ఈ క్యాడర్లను ఏర్పాటు చేయడం జరిగినది కావున వీరికి పనికి తగిన క్యాడర్ ఫిక్స్ చేసి ఆ క్యాడర్కు సమానమైన బేసిక్ వేతనాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్సు ఉద్యోగికి మరియు వారి ఇంటి కుటుంబ సభ్యులందరికి వర్తించే విధంగా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. మేహిళా ఉద్యోగస్తులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి, ప్రతి నెల 1వ తేదీన వేతనం ఇవ్వాలని,ప్రభుత్వానికి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ %డ% ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంపుదల గురించి కమిటి వేసారు సమస్యలు పరిష్కరించుతామని చెప్పారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడి 17 నెలలు అవుతుంది ఇంత వరకు ఉ ద్యోగులపై ద్యాసే లేదని,ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుంది. కావున ఉద్యోగులను రేగ్యులరైజెషన్ చేయాలని చాలా సార్లు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు,గత పి.ఆర్.సి. సందర్భంగా ఇవ్వవలసిన 7 నెలల పి.ఆర్.సి. బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్ల పెల్లి దివాకర్ గౌడ్,ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్,ఎన్ హెచ్ ఎం జిల్లా ఉపాధ్యక్షుడు ముస్తక్,సంగీత తో పాటూ తదితరులు పాల్గొన్నారు

## హయత్ నగర్ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన



**హయత్ నగర్ : జూన్ 5ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** హయత్ నగర్ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీలో. పైపులైన్ పనులు నార్నే శ్రీనివాస్ రావు పర్యవేక్షణ



**హైదర్ నగర్. ఈరోజు తెలంగాణ. జూన్ 5**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ లో పైప్ లైన్ పగిలి నిత్యం నీరు ప్రవహిస్తూ పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కరంగా ఉన్నదని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు, తక్షణమే స్పందించి అధికారులతో కలసి పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పిన హైదర్ నగర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు గారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ, శ్రీ రామ్ నగర్ కాలనీ లో పైప్ లైన్ పగిలి నిత్యం నీరు ప్రవహిస్తూ పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కరంగా ఉన్నదని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు, తక్షణమే స్పందించి అధికారులతో కలసి పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు గారు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు గారు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు గారు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,ఇదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఏఈ ప్రియాంక, సూపర్వైజర్ నరేంద్ర, నాయకులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. జూన్ 5**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గారు డివిజన్ లోని ప్రధాన సమస్యలను మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నవోదయ కాలనీలో ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యపై చర్చిస్తూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని మేయర్ గారిని కోరారు. అక్కడి కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ లేకపోవడం వల్ల జలాలు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు.

అపర్ణ సరోవర్ వెనుక భాగంలోని ఓపెన్ ఏరియాలోకి మొత్తం సీవేజ్ నీరు చేరుతుండడం వల్ల అక్కడి నివాసితులు తీవ్రమైన దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని వివరించారు. దీంతోపాటు, చిన్ని వర్షాలు పడినప్పటికీ గల్లీలు మునిగిపోతున్నాయని, వర్షపు నీటి పైపులు, డ్రైనేజీ కాలువలు కూడ శాసనబద్ధంగా నిర్మించాల్సిన అవసరం ఉందని గంగాధర్ రెడ్డి గారు స్పష్టంగా చెప్పారు.

ప్రధానంగా ఆయన సూచించిన అంశాలు:

1. నవోదయ కాలనీకి ప్రత్యేకంగా డ్రైనేజీ అవుట్ లెట్ ఏర్పాటు చేయడం.
2. అపర్ణ సరోవర్ వెనుక భాగంలో ఉన్న ఓపెన్ ఏరియాలోకి సీవేజ్ నీరు వెళ్లకుండా నివారించే చర్యలు.
3. కొత్త డ్రైనేజీ కాలువలు నిర్మించేందుకు తక్షణంగా ప్రణాళికలు రూపొందించడం.4 ప్రజల ఆరోగ్యం, శుభ్రత దృష్టిలో ఉంచుకుని పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

మున్సిపల్ అధికారులు వీటిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గంగాధర్ రెడ్డి గారు కోరారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం.



**కొండాపూర్. ఈరోజు తెలంగాణ. జూన్ 5** నేడు పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ - సి టీ జి (నగర మిద్దె తోటలు) వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ హర్కర శ్రీనివాస్ గారి ఆధ్వర్యం లో శ్రీమతి. ఇ.సరోజ గారి సారధ్యం లో"సేంద్రీయ పద్దతి ద్వారాపండించిందే తిందాంతినేదే పండించిదుదాం"అనే నినాదం తో 70,000 మందికి పైగా సభ్యులతో కొన సాగుతున్న సి టి జి , గత ఐదు (5) సంవత్సరాలుగా ప్రతి పర్యావరణ దినోత్సవం నాడు వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని విస్తరించే వినూత్న కార్యక్రమాలు చేస్తున్నది. నేడు అనగా తేదీ:5.6.2025 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సి.ఆర్ ఫౌండేషన్ ప్రాంగణంలో ఉన్న వృద్ధాశ్రమం వద్ద వివిధ మొక్కలు నాటడం జరిగినది. లక్ష్మణ ఫలం, ప్యాషన్ ఫ్రూట్ మొదలగు పళ్ళ మొక్కలు, రకరకాల కూరగాయల నార్లు, పూల మొక్కలతో పాటు మిరియాలు, ఆల్ స్పైస్, బిర్యాని ఆకు, మునగ, తమలపాకు, కరివేపాకు, ఇన్సులిన్, మల్టీవిటమిన్, మొదలగు ఆయుర్వేద మొక్కలను నాటడం జరిగినది. సి టి జి బృంద సభ్యులు ఆశ్రమవాసులు కలిసి భోజనాలు చేసి ఆశ్రమవాసులను ఉత్తేజపరిచారు.

ఈ కార్యక్రమంలో సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, ట్రెజరర్ వి చెన్నకేశవ రావు,సి ఆర్ పాలి క్లినిక్ చైర్మన్ పద్మశ్రీ డాక్టర్ దాసరి ప్రసాదరావు, డైరెక్టర్ డా.కునంనేని రజనీ, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జ్యోసబట్ల కల్పన, మహిళాసమాఖ్య నాయకులు శ్రీమతి పశ్య పద్మ, ఎన్. జ్యోతి,పడాల నళిని, సభ్యులు వి లలిత, ఎన్ రాజేంద్ర రావు, డాక్టర్ గోపీచంద్, వెలువోలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సీటీజీ గ్రూప్ సభ్యులు రమా మోటూరి, స్వాతి, కుసుమ, ధనలక్ష్మి, అఖిలాండేశ్వరి, మాధవి, పావని, అనిత, రాధ, శారద, సౌజన్య, శ్రీలక్ష్మి, అనురాధ, శ్రావణి, శ్రీలత, పద్మజ వాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారుఇంత మంచి అవకాశాన్ని కలుగ చేసేందుకు సిటిజి బృంద సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు.

# కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల పదవులు ఇవ్వాలి

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే**

**మాజీ ఎమ్మెల్యే సి.ప్రతాప్ రెడ్డి తదితర ముఖ్య నేతలకు అవకాశం కల్పించాలని వినతి**

**నియోజకవర్గంలో మరి కొంతమంది నేతల పేర్లు సిఫార్సు చేసిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**



**శంషాబాద్. ఈరోజు తెలంగాణ. జూన్ 5**షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ముఖ్యమైన నాయకులను కార్పొరేషన్ చైర్మన్ మరియు రాష్ట్ర కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా నియమించాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధిష్టానాన్ని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే శంకర్ వినతి పత్రాన్ని సమర్పించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇలాంటి గ్రూపు రాజకీయాలు లేని పార్టీగా అందరూ కలిసి ఐకమత్యంగా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమస్యగా పనిచేసి మెజార్టీ సాధించారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏదైనా కార్పొరేషన్‌లో చైర్మన్ పదవికి తాము సూచించిన నాయకులకు నియామకం కోసం వినతి పత్రం ద్వారా అధిష్టానానికి సూచించారు. ఇందులో ముఖ్యంగా కార్పొరేషన్ చైర్మన్ పదవుల జాబితాలో స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి సీనియర్ నేత మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు అగిరు రవి కుమార్ గుప్తాలకు సామాజిక న్యాయం ప్రకారం కార్పొరేషన్ పదవులు కేటాయించాలని మీనాక్షి నటరాజన్ కు తెలియజేశారు. అదేవిధంగా తన నియోజకవర్గం నుండి మరికొందరు అంకితభావంతో ఉన్న నాయకులను వివిధ రాష్ట్ర కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా నియమించడం కోసం సదరు నాయకుల పేర్లను పరిశీలించాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విధేయతను ప్రదర్శించారనీ మరియు 2023 అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించారనీ సమాజానికి సేవ చేయడం పట్ల వారి అంకితభావం మరియు నిబద్ధత వారిని ఈ ముఖ్యమైన పదవులకు అర్హులైన అభ్యర్థులను చేస్తాయనీ వినతి పత్రంలో అధిష్టానానికి సూచించారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టూరి జగదీశ్వర్ (బలిజ)జానంపేట నాగమణి (ముదిరాజ్),మహమ్మద్ ఇబ్రహీం,(మైనారిటీ)రాయికంటికృష్ణా రెడ్డి (రెడ్డి)జరుపుల నెహ్రూ నాయక్ (లంబాడా), బాదేపల్లి సిద్ధార్థ ఎస్సీ (మాదిగ), జిల్లెళ్ల రాం రెడ్డి (ఓసి) ల పేర్లను పరిశీలించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభ్యర్థించారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో నియోజకవర్గంలో పార్టీ తిరుగులేని అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి పార్టీకి ఒక మంచి పేరు తీసుకువస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము సూచించిన విధంగా అధిష్టానం తగిన సామాజిక న్యాయం చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు..

# ఎడమవైపు నిద్రపోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు..
# తెలిస్తే మీరు కూడా ఇలానే నిద్రపోతారు..



తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడమవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడమవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..

భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది. అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది.

ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే దయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

పడుకునే విధానం: ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

ప్రయోజనాలు: గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్థ పదార్థలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.

## రంగ రంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి.



**ఇబ్రహీంపట్నం. ఈరోజు తెలంగాణ. జూన్ 5** శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణంలిఇబ్రహీంపట్నం మండలం లోని దండు మైలారం గ్రామం లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆలయ కమిటీ చైర్మన్ కన్నమోని లింగం యాదవ్ మాట్లాడుతూ..... ఈ కళ్యాణ మహోత్సవ వేడుకకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టామని , అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

## వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య...



**గన్నేరువరం,ఈరోజు తెలంగాణ. జూన్ 05 (ముడికే రమేష్ యాదవ్):**గన్నేరువరం మండలం గునుకులకొండాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తాళ్ల పెల్లి పరుశురాములనే (80) వృద్ధుడు తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వృద్ధాప్య సమస్యల తో ఒంటరిగా జీవిస్తూ మానసిక వేదనకు లోనైనా పరుశురాములు, ఈ కారణంగానే ఘటనకు పాల్పడ్డారని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కోడలు అరుణ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ తాండ్ర నరేష్ దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసి కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# ఆకర్ష ఆక్సిడెంట్లు!

మేడమ్! నాలో వయసుకు మించిన వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదిస్తే యాంటీ ఆక్సిడెంట్లు సిఫారసు చేశారు. అయితే, నాకో సందేహం. సౌందర్యానికి, యాంటీ ఆక్సిడెంట్లకు సంబంధం ఉన్నదా?

**ఓ పాఠకురాలు**

మీ డాక్టర్ సలహా సరైందే. వయసు పెరిగేకొద్దీ చర్మం నిగారింపును కోల్పోతుంది. నిస్తేజం అవుతుంది. ముడతలు వచ్చేస్తాయి. ఈ మార్పును ఎవరూ ఆపలేరు. కాకపోతే, తగిన జాగ్రత్తలతో ఆ తీవ్రతను తగ్గించవచ్చు, ఆ పరిణామాన్ని కొంత మేర వాయిదా వేయవచ్చు. ఈ ప్రయత్నంలో యాంటీ ఆక్సిడెంట్స్‌దే కీలక భూమిక. చర్మం బిగుతుగా ఉండేందుకు, కళగా కనిపించేందుకు, నునుపుదేలేందుకు.. యాంటీ ఆక్సిడెంట్ల సహకారం అవసరం.

విటమిన్-ఎ, సి, ఇలలో ఇవి లభిస్తాయి. టమాట, పాలకూర, అల్లం, గ్రీన్ టీ, పుచ్చకాయ, డార్క్ చాకొలెట్ మొదలైన వాటిలో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ అపారంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉన్నవారికి ఏ సప్లిమెంట్లతోనూ పెద్దగా పని ఉండకపోవచ్చు. అయినా అవసరం అనిపిస్తే వైద్య నిపుణులను సంప్రదించండి.

## దేశంలో 10 కోట్లు దాటిన మధుమేహుల సంఖ్య..
# శరవేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి

మధుమేహం..! ప్రపంచ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధి ఇది..! క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లతో మనుషులు ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్లుగా మనిషి ఒంట్లో చేరి.. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తూ చివరకు మరణానికి చేరువ చేస్తుంది..! అయితే, మన దేశంలో ఇది మరింత వేగంగా విస్తరిస్తున్నది..! కేవలం గత నాలుగేళ్లలోనే దేశంలో మధుమేహుల సంఖ్య 44 శాతం పెరిగిందని తాజా అధ్యయనంలో తేలింది

**13.6 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు**

దేశంలో మధుమేహం విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. 2019లో 7 కోట్లుగా ఉన్న ఆ సంఖ్య కేవలం నాలుగేండ్లలో 44 శాతం పెరిగింది. అంతేగాక ప్రస్తుతం దేశంలో ప్రీడయాబెటిక్స్ (త్వరలో మధుమేహం బారినపడే అవకాశం ఉన్నవాళ్లు) సంఖ్య కూడా భారీగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా 13.60 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. అంటే దేశం మొత్తం జనాభాలో ప్రీడయాబెటిక్స్ సంఖ్య 15.3 శాతంగా ఉన్నది.




**గోవాలో ఎక్కువగా మధుమేహుల శాతం**

ఇక రాష్ట్రాల వారీగా చూస్తే గోవాలో డయాబెటిక్ రోగుల శాతం (26.4 శాతం) ఎక్కువగా ఉన్నది. పుదుచ్చేరి (26.3 శాతం), కేరళ (25.5 శాతం) ఆ తర్వాత వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా చూస్తే దేశం మొత్తం జనాభాలో 11.4 శాతం మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉన్నారు. మధుమేహుల సంఖ్య తక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు తాజా అధ్యయనం హెచ్చరికలు చేసింది. రాబోయే ఐదేళ్లలో ఆయా రాష్ట్రాల్లో షుగర్ రోగుల సంఖ్య శరవేగంగా పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.

**యూపీలో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు నాలుగు ప్రీడయాబెటిక్ కేసులు**

ఇక గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో డయాబెటిస్ కేసులతో పోలిస్తే ప్రీడయాబెటిక్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీల్లో డయాబెటిక్, ప్రిడయాబెటిక్ కేసులు సమంగా ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో డయాబెటిక్ రోగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నదని పరిశోధకులు తెలిపారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో డయాబెటిక్ రోగుల సంఖ్య కేవలం 4.8 శాతంగా ఉన్నది. కానీ అక్కడి ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య మాత్రం 18 శాతానికి పైగా ఉన్నది. అంటే జాతీయ సగటు 15.3 శాతం కంటే ఇది చాలా ఎక్కువ. ఆ రాష్ట్రంలో ఒక్క డయాబెటిక్ పేషెంట్ ఉంటే.. నలుగురు ప్రీడయాబెటిక్స్ ఉన్నారన్నమాట. వీళ్లంతా దయాబెటిక్ రోగులుగా మారితే అత్యధిక షుగర్ రోగులు ఉన్న రాష్ట్రంగా యూపీ నిలుస్తుంది.

సిక్కింలో దయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్ రెండూ ఎక్కువే

మధ్యప్రదేశ్‌లో ప్రతి దయాబెటిక్ పేషెంట్‌కు ముగ్గురు ప్రీడయాబెటిక్ లక్షణాలు కలిగినవాళ్లు ఉన్నారు. సిక్కింలో దయాబెటిక్ రోగులు, ప్రీడయాబెటిక్స్ సంఖ్య రెండూ ఎక్కువగానే ఉన్నాయి. ప్రీడయాబెటిక్ అంటే శరీరంలో షుగర్ స్థాయిలు ఉండాల్సిన దానికంటే కాస్త ఎక్కువగా ఉంటాయి. కానీ టైప్-2 దయాబెటిక్‌గా పరిగణించాల్సినంత ఎక్కువగా ఉండవు. ఈ ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నవాళ్లు తమ జీవనశైలిని మార్చుకోకపోతే కొన్ని నెలల్లోనే డయాబెటిక్ రోగులుగా మారిపోవచ్చని, కొందరు ఆ తర్వాత కూడా ప్రీడయాబెటిక్స్‌గానే కొనసాగవచ్చని, మరికొందరు జీవనశైలిని మార్చుకుని, హెల్తీ డైట్, వ్యాయామాలతో ప్రీడయాబెటిక్ లక్షణాలను పోగొట్టుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# బయోటిక్స్ అభయం

తిండి అరగడం కోసం, బలమైన రోగ నిరోధక వ్యవస్థ కోసం, నిలకడైన మూడ్ కోసం.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరాలంటే పొట్టకు మంచి చేసే పదార్థాల గురించి తెలుసుకోవాల్సిందే. పొట్ట లోపల ఉన్న మంచి బ్యాక్టీరియాను పెంపొందించడానికి మనం తీసుకునే ఆహారాన్ని ప్రీబయోటిక్ ఫుడ్ అంటారు. మొక్కల నుంచి లభించే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని సమకూరుస్తుంది. అలా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ద

అరటిపండ్లు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, జెరూసలేం ఆర్టిచోక్స్ (పొద్దు తిరుగుడు జాతికి చెందిన మొక్క), ఆస్పరాగస్ (తెలుగులో పిల్లితేగ అంటారు లిల్లీ జాతికి చెందింది), ఆపిల్, డాండీలియన్ గ్రీన్స్, ఓట్స్ మంచి ప్రీబయోటిక్ పదార్థాలు.

**ప్రొబయోటిక్స్..**


మన ఆహారంలోని కొన్ని రకాల సజీవ బ్యాక్టీరియా పొట్టలోకి వెళ్లి అక్కడున్న మంచి బ్యాక్టీరియాను కోట్లాదిగా పెంచుతుంది. ఇలాంటి పదార్థాలనే ప్రొబయోటిక్స్ అంటారు. పెరుగు, యోగర్ట్ లాంటివి పొట్టకు మేలుచేసే ప్రొబయోటిక్స్.

**పోస్ట్‌బయోటిక్స్...**

ప్రీబయోటిక్ పదార్థాల మీద ఆధారపడి ప్రొబయోటిక్స్ అభివృద్ధి చెందుతాయి. ఈ రెండిటి కలయిక వల్ల ఏర్పడే ఉప ఉత్పత్తులే పోస్ట్‌బయోటిక్స్. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. దీనికోసం ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ ఆహార పదార్థాలు రెండిటిని వేరువేరుగా తీసుకోవాలి.

**సింబయోటిక్స్..**

పొట్ట ఆరోగ్యం కోసం ఇచ్చే సప్లిమెంట్లలో ఈ పదం కనిపిస్తుంది. ఇది ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ మిశ్రమం. అయితే ఈ రెండు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తినడం కంటే, వీటి మిశ్రమాన్ని ఒకేసారి తీసుకోవడం ప్రభావవంతంగా ఉంటుందా? అనేదానిపై పరిశోధనలు స్పష్టతను ఇవ్వలేదు. కాబట్టి, సింబయోటిక్ సప్లిమెంట్లు వాడే విషయంలో డాక్టర్ సలహా తప్పనిసరి.



## ఈ 5 నగరాలను ఓసారి లుక్కేయండి..

# వీలైతే వెళ్లి చూడండి..!








ఎప్పుడూ చూసే పర్యాటక ప్రదేశాలు కాకుండా ఈసారి ప్రపంచంలోని కొన్ని అద్భుతమైన నగరాల గురించి తెలుసుకుందాం. అవెలా ఉంటాయి. వాటి ప్రత్యేకలతేంటి చూద్దాం.

ప్రపంచంలో ఎన్నో అందమైన నగరాలు ఉన్నాయి. నిత్యం వివిధ దేశాల నుండి పర్యాటకులను రారమ్మని ఆహ్వానిస్తుంటాయి. దీంతో చాలా మంది ట్రావెలర్లు ఆయా ప్రదేశాలకు వెళ్లి అక్కడి అనుభూతులను మనసారా ఆస్వాదిస్తారు. అలాంటి నగరాల్లో కొన్ని చాలా ప్రత్యేకమైనవి కూడా ఉంటాయి. అందులో ఈ 5 నగరాలు సైతం ప్రపంచ టూరిస్టుల మనసు గెలుచుకున్నాయి. కొద్ది రోజులు అక్కడ ఉండి స్థానిక సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని వారు ప్రత్యేక అనుభూతికి గురయ్యారు. మీరు కూడా అలాంటి ప్రత్యేకమైన నగరాలేవో.. అక్కడున్న విశేషాలేంటో తెలుసుకోవాలనుకుంటే ఈ సమాచారం మీకోం. (%ూష్ట్రశీ జతీవసఱ: ఖఅంజూశ్రీఖంష్ట్ర)

%సరాజేవో, బోస్నియా..

సరాజేవో, బోస్నియా.. బోస్నియాలోని సరాజేవో ప్రపంచంలోని అందమైన నగరాల్లో ఒకటి. నగరం చుట్టూ ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి. అలాగే ఈ నగరంలో గత కాలానికి చెందిన చేదు జ్ఞాపకాలు కూడా కనిపిస్తుంటాయి. అయితే, ఇప్పుడు ఈ సరాజేవో భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు. అక్కడ చర్చిలు, మసీదులు, ప్రార్థనా మందిరాలు దాదాపు ఒకదాని పక్కన మరొకటి కనిపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అందుకే ఈ నగరాన్ని "యూరోపియన్ జెరూసలేం" అని పిలుస్తారు.

ఏథెన్స్, గ్రీస్..

ప్రపంచంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి గ్రీస్‌లోని ఏథెన్స్. ఇదో అద్భుతమైన, చారిత్రకమైన నగరం. ఇప్పటికీ అక్కడ అనేక చారిత్రక అవశేషాలు కనిపిస్తుండటం విశేషం. అలాగే అక్కడి పార్క్‌లు, బీచ్‌లు, అద్భుతమైన నిర్మాణాలు, సుందరమైన ప్రదేశాలు పర్యాటకులను మైమరపిస్తుంటాయి. రెండు దశాబ్దాలుగా అక్కడి మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపడటంతో టూరిజం రంగంలోనూ మంచి గుర్తింపు సాధించింది. దీంతో ఈ చారిత్రక నగరాన్ని ఒక్కసారైనా చూసితీరాల్సిందే.

బాన్స్కో, బల్గేరియా..

బల్గేరియాలోని బాన్స్కో అనే నగరం అత్యంత అందమైనదని చెప్పొచ్చు. ఇది పిరిన్ నేషనల్ పార్క్‌లో భాగమైన పిరిన్ హిమాలయ పర్వతాల దిగువన ఉండే అద్భుతమైన పర్యాటక ప్రదేశం. ఇక్కడ ఉండే టోడోర్కా శిఖరం అనేక కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు మంచు అందాల్లో తడిసిముద్దవుతారు. స్కీయింగ్, స్నోబోర్డ్ వంటి సాహస క్రీడలు ఆస్వాదించేవారికి ఇదో స్వర్గధామం అని చెప్పొచ్చు. అలాగే పిరిన్ నేషనల్ పార్క్‌లోని క్రాగీ ఆల్పైన్ చెట్ల అందాలు, సమీపంలో అండే హిమనీ సరస్సులు, ఎత్తైన పర్వత శిఖరాలు ఎవరికైనా తప్పక నచ్చుతాయి.

టోక్యో, జపాన్..

జపాన్‌లోని టోక్యో ప్రపంచంలోనే అద్భుతమైన ఎలక్ట్రానిక్ సిటీ అని చెప్పొచ్చు. అక్కడ రాత్రివేళ ఏ మూలకెళ్లినా కళ్లు జిగేల్ మనే విద్యుద్దీపాల అందాలే కనువిందు చేస్తాయి. ముఖ్యంగా టోక్యోలో చూడాల్సిన వాటిల్లో స్కై ట్రీ, షిబుయా క్రాసింగ్, సకురా ట్రీ లైన్డ్ స్ట్రీట్స్ తప్పక ఉంటాయి. అలాగే అక్కడి అందమైన పార్కులు, ఆలయాలు, సంస్కృతి సంప్రదాయాలు కూడా తప్పక ఆస్వాదించాల్సినవే. అలాగే ముందుగా చెప్పినట్లు ఈ నగరంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్‌కైనా దొరుకుతాయి.

మెర్‌జౌగా, మొరాక్కో..

మొరాక్కోలోని మెర్‌జౌగా అనేది అద్భుతమైన ఎడారి ప్రాంతం. ఇక్కడికి చాలా మంది పర్యాటకులు వచ్చి సేద తీరుతుంటారు. ఇది సహారా ఎడారికి ప్రధాన ద్వారం అని కూడా చెప్పొచ్చు. అలాగే ఇక్కడ తప్పక సందర్శించాల్సిన వాటిల్లో ఎర్గ్ చెబ్బీ ప్రధానమైన ఎడారి ప్రాంతం. అక్కడ పర్యాటకులు వివిధ రకాల కార్యకాలపాలను ఆస్వాదిస్తారు. సాండ్ డ్యూన్స్‌లో ట్రెక్కింగ్, క్యాంపింగ్, హైకింగ్, సఫారీ రైడ్లు ఆస్వాదిస్తుంటారు. దీంతో ఇది కేవలం అందమైన ప్రదేశంగానే కాకుండా మంచి సాహసయాత్రగానూ మిగిలిపోతుంది.

## హాలీ డే ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా?

# వీసా లేకుండానే ఈ దేశాలు చుట్టేయండి



హాలీ డేస్ అనగానే చాలామంది టూర్స్ ప్లాన్ చేస్తుంటారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా హాలీ డే ట్రిప్ వేస్తుంటారు. ఒక్కో ఏడాది ఒక్కో ప్రాంతానికి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు.

కొంతమందికి అయితే భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా తిరిగి రావాలని కొంతమందికి కోరిక ఉంటుంది. కానీ విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలి.. దీనికి చాలా తతంగం ఉంటుందనే ఆలోచనతో చాలామంది వెనక్కి తగ్గుతుంటారు. చూసిన ప్లేస్‌లు అయినా సరే మళ్లీ మళ్లీ వెళ్లొస్తుంటారు. కానీ వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా తిరిగి రావడానికి కొన్ని దేశాలు భారతీయులను ఆహ్వానిస్తున్నాయని తెలుసా! మన వాళ్లకు ఆయా దేశాలే ఈ వీసాలు, వీసా ఆన్ అరైవల్ ఏర్పాటు చేస్తున్నాయి. మరి ఆ దేశాలేంటో ఒకసారి చూద్దామా..

**మాల్దీవులు**

హాలీ డేస్‌లో రిలాక్సేషన్‌కు మాల్దీవులు చక్కటి ప్లేస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా హనీమూన్‌కు వెళ్లే కొత్త జంటలకు ఇది చాలా ఫేమస్. టూరిస్టులు చూసేందుకు, ఎంజాయ్ చేసేందుకు ఇక్కడ చాలా ప్రదేశాలు ఉంటాయి. ఎన్నో అడ్వెంచరస్ గేమ్స్ కూడా ఆడేందుకు అవకాశం ఉంటుంది. అందుకే కాస్త ఖర్చయినా సరే చాలామంది మాల్దీవులను ప్రిఫర్ చేస్తుంటారు. అయితే మాల్దీవులకు వెళ్లాలంటే వీసా ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. కానీ అక్కర్లేదు. భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వం వీసా ఆన్ అరైవల్ సమకూరుస్తోంది. ఈ విధానం ప్రకారం ఎలాంటి ఛార్జీలు లేకుండానే వీసాలను పొందవచ్చు. 30 రోజుల నుంచి 90 రోజుల కాలపరిమితితో ఈ వీసా పొందవచ్చు.

**బ్యాంకాక్ ( థాయిలాండ్ )**

వెకేషన్ అనగానే చాలామంది నోట వినిపించే పేరు థాయిలాండ్. కుర్రకారు నుంచి పెద్దవాళ్ల దాకా ఒక్కసారైనా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేసి రావాలని అనుకుంటుంటారు. థాయిలాండ్‌లో ఒక్క బ్యాంకాక్ మాత్రమే కాదు.. క్రిబి, ఫుకెట్, ఫిఫి దీవులు కూడా పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. ఇక్కడికి హాలీ డే ట్రిప్ వెళ్లాలని అనుకుంటే ఎలాంటి వీసా అక్కర్లేదు. థాయిలాండ్ వెళ్లిన తర్వాత కేవలం 35 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా తీసుకోవచ్చు. ఈ వీసాతో 15 రోజుల పాటు థాయిలాండ్‌లోని అన్ని దీవులు తిరిగేసి రావొచ్చు.

**ఇండోనేసియా**

అందమైన బీచ్‌లకు, నోరూరించే వంటకాలకు ఇండోనేసియా ఫేమస్ అని చెప్పొచ్చు. ఇక్కడి సముద్ర తీరంలో సేద తీరేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వెళ్లాలంటే కూడా ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇండోనేసియా వెళ్లిన తర్వాత దాదాపు 30 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా పొందవచ్చు. దీని కాలపరిమితి రెండు నెలలు ఉంటుంది.

**కాంబోడియా**

ప్రకృతి ప్రేమికులకు కాంబోడియా వీనుల విందును కలిగిస్తుంది. ఇక్కడ అడవులు, చెట్లతో పాటు పురాతన బౌద్ధ ఆలయాలు, కోటలు, బురుజులు విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడికి వెళ్లాలని అనుకుంటే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఈ- వీసా పొందవచ్చు. లేదా కాంబోడియా వెళ్లిన తర్వాత 30 రోజుల గడువుతో వీసా తీసుకోవచ్చు.

**శ్రీలంక**

భారత్‌కు దక్షిణ దిక్కున ఉన్న శ్రీలంక ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి విభిన్న వృక్ష జాతులు, దట్టమైన అడవులు, బీచ్‌లు ఈ ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ పద్ధతిలో శ్రీలంకకు అనుమతిస్తారు. ఆన్‌లైన్‌లో దాదాపు 30 డాలర్లు చెల్లించడం ద్వారా ఈ వీసాను పొంది.. నెల రోజుల పాటు శ్రీలంకలో తిరిగి రావొచ్చు.

**నేపాల్**

హిమాలయాలలో ఉన్న నేపాల్ ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి లేక్ టేబుల్ ల్యాండ్ పర్యాటకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ దేశానికి వెళ్లాలంటే పాస్‌పోర్టు కూడా అవసరం లేదు. ఏదైనా గుర్తింపు పత్రం చూపిస్తే సరిపోతుంది. భారతీయులకు ఎలాంటి షరతులు విధించరు.

**భూటాన్**

ఈ దేశం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుంది. కలుషితం కాని ప్రకృతి సౌందర్యాన్ని ఇక్కడ చూడవచ్చు. ఇక్కడి కట్టు, బొట్టు అన్నీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఇక్కడకు వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. గడువు కూడా లేదు.

**మారిషస్**

వాటర్‌ఫాల్స్, దట్టమైన అడవులు, బ్ల్యూ బే మెరీనా పార్క్, పీటర్ బోత్ కొండలు, నేచుర్ పార్క్ చూడదగిన ప్రదేశాలు. ఈ దేశంలో వీసా లేకుండా 90 రోజులు ఉండవచ్చు.

**వియత్నాం**

చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు అంటే ఆసక్తి ఉన్నవాళ్లు వెళ్లేందుకు వియత్నాం చక్కటి ప్రదేశం. భారత్ నుంచి వచ్చే టూరిస్టుల కోసం ఇక్కడే తక్కువ ధరలో వీసాలను అందిస్తున్నారు. 30 రోజుల నుంచి 90 రోజుల వరకు బస చేసేందుకు వీలుగా ఇక్కడ వీసాలు పొందవచ్చు. దీనికోసం దాదాపు రూ.7800 చెల్లించాల్సి ఉంటుంది.

ఇవే కాదు ఇంకా చాలా దేశాలు వీసాలు లేకుండా భారతీయులను తమ దేశానికి ఆహ్వానిస్తున్నాయి. ఆయా దేశాలకు వెళ్లిన తర్వాత వీసాలు పొందే ఛాన్స్ ఇస్తున్నాయి. ఆ జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

# మహేంద్రజాలం టక్కుటమారం

**రత్నాకర నగర మహారాజు చనిపోగా.. శరభుడు అనే వ్యక్తి ఆ రాజు దేహంలోకి పరకాయ ప్రవేశం చేశాడు. అతణ్ని వంచించడానికి ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుణ్ని ఆశ్రయించింది యువరాణి కాంతిసేన. దాంతో రాజు దేహాన్ని విడిచి శరభుడు వేరొక యువకుడి దేహంలోకి మారిపోయాడు.దరత్నాకర నగరానికి రాణిగా కాంతిసేన పట్టాభిషిక్తురాలైంది. అప్పటివరకూ చెలికత్తెగా ఉన్న కేసరిణి.. మంత్రిమండలిలో చోటు సంపాదించింది. మహారాజు మరణ రహస్యాన్ని తన ఇంద్రజాల విద్యతో ఛేదించిపెట్టాడు భద్రుడు. పరకాయ ప్రవేశంతో తమ రాజ్యంలో అలజడికి కారణమయ్యాడు శరభుడు. ఆ తరువాత శాలివాహనుడనే యువకుడి దేహంలోకి మారాడు. వాళ్లిద్దరినీ అడ్డు తొలగించుకోవాలని, వారి విద్యలను తాను సంగ్రహించాలని కాంతిసేన నిర్ణయించుకుంది. కానీ, ఆమె ప్రయత్నంలో శంతనుడు.. పాపం ఒక పావులా మారాడు. భద్రుడితో శంతనుడికి ముందునుంచీ స్నేహం ఉంది. ఇప్పుడు కొత్తగా శాలివాహనుడితో కూడా స్నేహం మొదలుపెట్టాడు. ఇద్దరికీ కాంతిసేనపై మోజుంది. వాళ్లిద్దరినీ ఆమెతో కలిపేందుకు కేసరిణితోపాటు శంతనుడు కూడా సహకరించాడు.**



కాంతిసేన వాళ్లిద్దరినీ వరించినట్లే కనిపించింది. అయితే ముందుగా ఒక షరతు పెట్టింది. దానిప్రకారం వాళ్లు తమ విద్యలను ఆమెకు ధారపోయాలి. ఆమె షరతు విని భద్రుడు, శరభుడు కూడా ముందుగా కలవరపడ్డారు. ఆ విద్యలు ఒకసారి వేరొకరికి ఇచ్చేస్తే.. ఇక తమకు ఉపకరించవు. అయినా కాంతిసేనను పెళ్లాడాలనే కోరికతో.. భద్రుడు తన ఇంద్రజాల విద్యను, శరభుడు పరకాయ ప్రవేశ విద్యను కాంతిసేనకు ధారపోసేశారు.మరునాడే పెళ్లిముహూర్తం పెట్టిస్తానని, ఇద్దరికీ వేర్వేరుగా మాటిచ్చిన కాంతిసేన.. వాళ్లకు ద్వీపాంతరవాస శిక్ష విధించింది.

వాళ్లిద్దరితోపాటుగా అనుకోకుండా శంతనుడు కూడా నౌకలో ఎక్కాల్సి వచ్చింది.నడిమంతరంగా వచ్చిన విద్యలు రెండూ వచ్చినట్టే పోయాయని శరభుడు, భద్రుడు విచారించారు. దుష్టులతో సహవాసం చేసినందుకు తగిన ఫలితం లభించిందని శంతనుడు బాధపడ్డాడు.

ఆ నౌక కుశద్వీపంలో ఆగింది. అక్కడ దిగగానే నరమాంస భక్షకులు వారిని చుట్టుముట్టారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ముగ్గురూ పరుగులు మొదలుపెట్టారు. వాళ్ల అదృష్టం బాగుండి.. సమయానికి ఆ ద్వీపాన్ని ఏలే కుశధ్వజుడనే రాజు అక్కడికి వేటకు వచ్చాడు. వీళ్లను రక్షించి, కోటకు తీసుకువెళ్లాడు.తన కొడుకైన వీరసేనుణ్ని పిలిచి%౯ా% "పుత్రా! వీళ్లు ముగ్గురూ జంబూద్వీపం నుంచి వచ్చారు. ఒక మోసగత్తె వల్ల తమ ఇంద్రజాల, పరకాయ ప్రవేశ విద్యలను పోగొట్టుకున్నారు. నువ్వు మహేంద్రజాల విద్యా నిపుణుడివి కదా! వీళ్లకు తగిన న్యాయం చేయగలవా?!" అన్నాడు.

వీరసేనుడు అంగీకరించాడు. ముగ్గురినీ వెంటబెట్టుకుని, రత్నాకర నగరానికి చేరుకున్నాడు. తన మహేంద్రజాల విద్యతో ఒక ఉద్యానవనం కల్పించుకుని, దానిలో మహేంద్ర భవనం నిర్మించాడు. నగరంలో విశేషాలు తెలుసుకురమ్మని కొందరు సేవకులను పంపాడు. భద్రుడు, శరభుడు, శంతనుడు ముగ్గురూ కూడా యోగుల్లా గడ్డాలు పెంచి, ఉద్యానంలో తపస్సు చేసుకుంటున్నట్లు నటించసాగారు.

నగరి వెలుపల కొత్తగా ఉద్యానం వెలిసినట్లు చారుల వల్ల కాంతిసేనకు తెలిసింది. తన ప్రియసఖురాలైన కేసరిణిని పిలిచి, విశేషాలు తెలుసుకుని రమ్మని పంపింది. కేసరిణి వస్తూనే యోగుల వేషాల్లో ఉన్న ముగ్గురినీ గుర్తుపట్టింది. వాళ్లను మాటల్లో పెట్టి, మాయచేసి.. వచ్చినవాడు వీరసేనుడని, మహేంద్రజాల విద్యా నిపుణుడని తెలుసుకున్నది. తిన్నగా వీరసేనుని వద్దకు వెళ్లి, తాను మహారాణి కాంతిసేన పంపగా వచ్చానని చెప్పి.. కొన్ని కానుకలు సమర్పించింది.

వీరసేనుడు వాటిని అంగీకరించకుండా.. "మీరు బ్రాహ్మణ ధనాన్ని అపహరించారు. మీవంటి పాతకుల పూజ మేము అంగీకరించం. వాళ్ల సొత్తు వాళ్లకిచ్చి వేయండి. లేదంటే బలాబలాలు చూసుకుందామని మీ రాణికి నా మాటగా చెప్పు" అన్నాడు.అప్పుడు కేసరిణి యుక్తిగా.. "మీరు ఒకవైపు వాదనే విని తీర్పు చెబుతున్నారు. మా కాంతిసేన చక్కనిది. స్త్రీలలో రత్నం వంటిది. రత్నం నిజానికి మీవంటి రాజుల వద్ద ఉండాలి. వాళ్లు ముగ్గురూ గులకరాళ్ల వంటివాళ్లు. తమ విద్యలను ఎరవేసి, తన రాజ్యాన్ని కాజేయాలని చూశారు. అందుకే తగిన రీతిగా దండించింది. మీరొక్కసారి ఆమెను చూడండి. ఆమె పుణ్యం ఫలిస్తే మీరే ఆమెకు తగిన భర్త కాగలరు" అంటూ అతనికి ప్రీతి కలిగేలా మాట్లాడింది.

**అప్పటికి వీరసేనుడు ఏ సమాధానమూ చెప్పలేదు.**

మరునాడు కాంతిసేన సఖులతో కలిసి వీరసేనుడు నిర్మించుకున్న భవంతికి సమీపంలో ఒక ఉద్యానవనం కల్పించి, దానిలో విహరించ సాగింది. దానిని ఇంద్రజాలంగా గ్రహించిన వీరసేనుడు, తన మహేంద్రజాల విద్యతో.. జంఝామారుతం చెలరేగేలా చేశాడు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కుండపోతగా వర్షం కురిపించాడు. ఒక్క ముహూర్తకాలంలో కాంతిసేన నిర్మించిన ఉద్యానవనం నాశనం అయిపోయింది.అది చూసిన కాంతిసేన ఈసారి.. అనేక క్రూరమృగాలతో నిండిన అడివిని సృష్టి చేసింది. దానిని చూసిన శరభుడు మొదలైన వారంతా హాహాకారాలు చేశారు.

"భయపడకండి" అని వారితో చెబుతూ.. ఆ మృగాలను వేటాడే జంతువులను సృష్టించాడు వీరసేనుడు. చూస్తుండగానే కాంతిసేన పుట్టించిన జంతువులన్నీ మాయం అయ్యాయి. అప్పుడు కాంతిసేన.. 'అయ్యయ్యో! చూసేవారిని కనీసం ఒక్కరోజుపాటు మాయలో ముంచెత్తే నా ఇంద్రజాలం పనిచేయకుండా పోయిందే?! అతడు సృష్టించిన వనం, జంతువులు చెక్కుచెదరకుండా ఉన్నాయి. నేను చేసినవేమో ధ్వంసమైపోయాయి. ఈ మహేంద్రజాలాన్ని జయించడం శక్యం కాకుండా ఉంది' అని చాలాసేపు ఆలోచించుకుంది.

చివరికి వీరసేనునిలో మదన వికారాన్ని కలిగించేలా కొన్ని మాయలు కల్పించింది. ఎంత వారలైనా కాంతదాసులే కదా! ఆమె రూపురేఖా విలాసాలకు, కురిపించిన హొయలకు వీరసేనునికి దిమ్మతిరిగి పోయింది. అలా అతని మతిచెడగొట్టి, కాంతిసేన తన మందిరానికి తరలి వెళ్లిపోయింది. ఆ రాత్రంతా వీరసేనుడు చెప్పలేని తాపాన్ని అనుభవించాడు. అతనికి ఉపశమనాన్ని అనుగ్రహించే దేవతలా కేసరిణి దిగివచ్చింది.

"ఆర్యా! మీ మహేంద్రజాల విద్యముందు మా మహారాణి విద్యలు ఎందుకూ కొరగావు. తనను గెలిచినట్లే భావించమని, తనను చేపట్టమని మీకు విన్నవిస్తున్నది" అని సందేశం వినిపించింది.

వీరసేనుడు పూర్తిగా కాంతిసేన విసిరిన వలలో చిక్కుకుపోయాడు. ఆమెను చేపట్టడానికి నిశ్చయించుకున్నాడు. ఆనాటి సాయంత్రమే అచ్చంగా తన రూపంలోనే ఉండే ఒక మాయా సుందరిని సృష్టించి.. ఉద్యానానికి పంపింది కాంతిసేన. ఇంద్రజాలానికి, నిజానికి తేడా గుర్తుపట్టలేనంత మోహంలో మునిగిపోయి ఉన్నాడు వీరసేనుడు. కేసరిణి మధ్యవర్తిగా ఉండి.. వారిద్దరికీ గాంధర్వ వివాహం జరిపించింది. పుష్పశయ్య అమరించి, ఏకాంతం కల్పించి వారిమధ్య నుంచి తొలగిపోయింది. వీరసేనుడు కోరికతో ముందడుగు వేసే సమయంలో.. మాయా యువతి మంచం దిగి, దూరంగా నిలబడింది.

"సుందరీ! మనకు కొదవేమున్నది?! వెనుదీయడం దేనికి? నీ కోరిక ఏమిటో చెప్పు" అన్నాడు వీరసేనుడు.

అప్పుడా సుందరి.. "నవమన్మథా! నీకు నిజంగా నెరవేర్చే ఉద్దేశం ఉందో లేదో తెలియకుండా.. నా మనసులోని కోరిక బయటికి చెప్పుకొని నేను పలచన కావడం ఎందుకు?" అన్నది వయ్యారాలు పోతూ.

ఆమె కనుసైగలు అతనిలో సెగలు రేపాయి.

"ఆహా సుందరీ! నేనాగలేను. నిన్నిప్పుడే ధర్మపత్నిగా స్వీకరించాను కదా! నావద్ద ఉన్నది ఏదైనా సరే నీదే. ఇది ముమ్మాటికీ నిజం" అన్నాడు వేగిరపడుతూ. "మీ మహేంద్రజాల విద్య నాకు అనుగ్రహించండి" అని కోరింది మాయా యువతి."అంతేనా.. ఇంత చిన్న కోరిక కోరడానికి సంశయం ఎందుకు? పోయి నీళ్లు తెచ్చుకో. ఇప్పుడే నీకు విద్య ధారపోస్తాను" అన్నాడు వీరసేనుడు ఏమీ ఆలోచించకుండా.

నీరు తెచ్చే నెపంతో మాయా యువతి వెళ్లింది. ఈసారి స్వయంగా కాంతిసేనే వచ్చింది. మహేంద్రజాల విద్యను స్వీకరించింది. అక్కడితో తన ఇంద్రజాలాన్ని ఉపసంహరించింది. వీరసేనుడు తెలతెలబోతుండగా.. అతనికి సాయం చేయడానికి వచ్చిన ముగ్గురితోపాటు చెరసాలలోకి తోయించింది.

"ఒక్క ఆడదాని చేతిలో నలుగురం మోసపోయాం. మన తెలివితేటలు, నేర్చిన విద్యలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి" అని భద్రుడు వాపోయాడు.

వీరసేనుడిలో ఇంకా ఆశ చావలేదు. "మిత్రమా! ఎలాగోలా ఈ ఖైదు నుంచి తప్పించుకుపోయే మార్గం వెతికిపట్టుకుందాం. గజదొంగలైన నా మిత్రులు ఇద్దరున్నారు. వాళ్లకు టక్కు %--% టమార విద్యలు తెలుసు. వారిముందు కాంతిసేన ఎందుకూ కొరగాదు. చూస్తుండండి.. ఎలాగైనా వాళ్లను తీసుకొచ్చి, దీనికి ప్రతిక్రియ చేసి తీరతాను" అని ప్రతిజ్ఞ చేశాడు.

కొంతకాలం గడిచింది. కాంతిసేన తండ్రి సంవత్సరీకాలు వచ్చాయి. ఆ సందర్భంలో మహారాణి కొందరు ఖైదీలకు క్షమాభిక్ష పెట్టింది. కారాగార అధికారులు పొరపాటుగా వీరసేనుడిని, మిగిలిన ముగ్గురినీ కూడా విడిచి పెట్టేశారు. ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా వాళ్లు ముగ్గురూ రత్నాకర నగరాన్ని దాటి వెళ్లిపోయారు. వీరసేనుడి సొంత ఊరైన కుశద్వీపాన్ని చేరుకున్నారు. వీరసేనుడు తన మిత్రులైన దొంగలిద్దరినీ రప్పించాడు.

"టక్కరీ! టమారీ! మీరు నాకో ఉపకారం చేయాలి. ఇంద్రజాల విద్యలు నేర్చిన ఒక ఆడది మమ్మల్ని అవమానించింది. మీరెలాగైనా ఆమెను ఎత్తుకు రావాలి. మీ విద్యలు ఎదురులేనివి. ప్రాకారాలు, గోపురాలు, గోడలు, తలుపులు ఏవీ మీ గమనానికి అడ్డం పడవు కదా.. మీరు తలుచుకున్న చోటుకు ఏ ఆటంకమూ లేకుండా వెళ్లిపోగలరు కదా!" అని కోరాడు.

"రాజమిత్రమా! మీ కోరిక నెరవేర్చడం మా తక్షణ కర్తవ్యం" అంటూ వాళ్లిద్దరూ అప్పుడే బయల్దేరారు.

మాయారూపులై మూసి ఉన్న తలుపుల నుంచి, రాతికట్టడాలలో నుంచి కూడా తేలికగా నడుచుకుంటూ.. రాజమందిరంలో ప్రవేశించారు వాళ్లిద్దరూ. అంతఃపురంలో కలకలం రేకెత్తించారు. అంతఃపుర స్త్రీలను భయపెట్టారు. చివరికి కాంతిసేనను చేజిక్కించుకుని, ఆమెతో సహా.. రాజభటుల చేతికి చిక్కకుండా కోట దాటిపోయారు. అతివేగంగా ప్రయాణించి కుశద్వీపం చేరుకుని, వీరసేనుని ముందు ఆమెను నిలబెట్టారు.

ఆమెను చూసి.. "కాంతిసేనను తెమ్మంటే పరిచారికను తెచ్చారేమిటిరా?!" అని వీరసేనుడు విసుక్కున్నాడు."ఈమే ముందుకొచ్చి 'నేనే కాంతిసేనను!' అంటే.. సరిగ్గా విచారించకుండానే తీసుకొచ్చాం. మొత్తంమీద అదెవరో కానీ జిత్తులమారిలా ఉంది. పోనివ్వండి యువరాజా! మరోసారి రత్నాకర నగరానికి వెళ్తాం. మీరు గుర్తులు చెప్పండి.. కాంతిసేనను తప్పకుండా తీసుకువస్తాం" అని టక్కరి, టమారి ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు.

ఈసారి వాళ్లిద్దరూ సరైన జాగ్రత్తలు తీసుకున్నారు. కాంతిసేనను పట్టుకుని బంధించి, కోట దాటించారు. అడవి మార్గం గుండా ఆమెతో కలిసి ప్రయాణించ సాగారు. మార్గమధ్యంలో ఒకచోట కాంతిసేన కుప్పకూలిపోయింది. ఆమె శరీరం చల్లబడి, ముఖం వివర్ణమైపోయింది. దేహంలో ప్రాణం పోయింది.'ఇప్పుడేం చేయాలి? ఈ శవాన్ని తీసుకుపోయి యువరాజు ముందుంచాలా?! దీనినిక్కడే పారేసి పోవాలా?!'.. అని తర్కించుకోసాగారు టక్కరి, టమారి.అంతలో వాళ్లను అనుసరిస్తూ వచ్చిన కేసరిణి.. "అయ్యా! ఈమె మా మహారాణి. అయిందేదో అయిపోయింది. మీరీ శవాన్ని అప్పగిస్తే, ఉత్తరక్రియలు నిర్వహించుకుంటాం" అని బతిమాలింది.


టక్కరి, టమారి అంగీకరించారు. ఉత్త చేతులతో వెళ్లి, వీరసేనుడి ముందు నిలబడ్డారు."మీరిద్దరూ మరోసారి మోసపోయారు" అన్నాడు వీరసేనుడు నిర్వేదంతో. "అదేమిటి యువరాజా! భయం వల్ల ఆమె చనిపోవడం మేం కళ్లారా చూశాం" అన్నారు టక్కరి, టమారి."కాదు.. ఆమె పరకాయ విద్యలో ప్రవీణురాలు. బహుశా మీరు చూసిన సమయంలో ఏదో దేహాన్ని ఆశ్రయించి చనిపోయినట్లు నాటకం ఆడి ఉంటుంది. కావాలంటే మీరు మళ్లీ వెళ్లి చూడండి. ఆమె బతికే ఉంటుంది" అని చెప్పాడు. "అదే నిజమైతే.. ఈసారి ఆమె మానుంచి తప్పించుకోలేదు" అని హుంకరించారు టక్కరి, టమారి.

# చెంబులకొద్దీ నీళ్లు ముంచి ఇస్తుంటే.. బడికి పోయినా బాగుండె అని అనిపించింది!

**'బడి ఎగ్గొట్టడానికి ఏం కారణం దొరుకుతుందా!?' అని ఎదురు చూసే నాకు.. గొప్ప అవకాశం లభించింది. ఆ రోజు ఉదయాన్నే.. "ఇవాళ్ల మనింటికి శానమంది పట్వారీలు వొస్తరు. మరి ఇక్కడ్నే తింటరు గావొచ్చు!" అంటూ నాన్న.. అమ్మకు ఓ హింట్ ఇవ్వడం నా చెవిన పడింది. ఇక అంతే! వాన వచ్చేముందు ఆకాశం మబ్బులు కమ్మి, ఎక్కడినుంచో చల్లగాలిని పంపి సంకేతం ఇచ్చినట్లుగా.. మనమూ సిగ్నల్ ఇవ్వాలిగా మరి! పొద్దున్నే నాన్న దగ్గరికి వెళ్లి.. "నాన్నా! నాకు కడుపు నొస్తుంది కొంచెం!" అన్నాను మొహం కాస్త బాధగా పెట్టి. "కొంచెం ఆగినాక అది ఎక్వ అయ్యే అవకాశం కూడా ఉండొచ్చు!".. నవ్వుతూ అన్నది అటుగా వచ్చిన అమ్మ. నాన్న దానికి ఏ మాత్రం స్పందించకుండా, నా పొట్టను మృదువుగా నిమిరి (చిన్నపిల్లల్ని నాన్న అలాగే గారాబం చేసేవాడు).. "బుజ్జీస్! రాత్రి ఏం తిన్నవ్?" అని అడిగాడు. నాకేం గుర్తు లేదు. తిండికి కడుపు నొప్పికి సంబంధం ఉంటుందనే సత్యం, దాని ఆధారంగా నిజనిర్ధారణ చేస్తారనే లౌక్యం.. రెండూ తెలియని అయిదేళ్ల వయసు.**

సరే, ఎలాగైతేనేం.. మొత్తానికి బడి ఎగ్గొట్టాను. పదకొండింటికల్లా ఒకరి వెనుక ఒకరు దాదాపుగా ఇరవైమంది దాకా వచ్చారు. వాళ్లంతా చుట్టుపక్కల ఊర్లనుంచి వచ్చారు. పైగా అప్పట్లో భోజన వసతి కల్పించే హొటళ్లు లేవు. కాబట్టి, వాళ్లు మా ఇంట్లోనే భోంచేస్తారని తెలిసి లోపల్లోపల సంతోషం వేసింది.నాన్న.. వాళ్లు తెచ్చిన దఫ్తరాలు (ఫైల్స్ అనుకుంటా) చూస్తున్నాడు. అమ్మ లోపల వంట చేస్తున్నది. ఒకళ్లిద్దరు ఇంటిముందు వేపచెట్టు కిందా, ఇంటి పక్కన చింతచెట్టు కిందా మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో నీళ్లకుండకు బట్టలు తొడిగినట్టున్న ఒకాయన నన్ను చూసి.. "పాపా! అమ్మను కొన్ని మంచినీళ్లు ఇయ్యమని చెప్తవా?!" అనడిగాడు. "ఓ!" అని లోపలికి తుర్రుమన్నాను. నానమ్మ స్నానం చేస్తున్నది. అమ్మ వంటపనిలో తలమునకలై ఉంది. నాకు జాలేసింది. అయినా ఈ పొగ గొట్టాలకు, నీళ్ల కుండలకు అమ్మ నీళ్లివ్వడం ఎందుకు? అనిపించింది. పైగా నేను బడి ఎగ్గొట్టి ఇంట్లో ఉన్నాను. కనుక నీళ్లయినా ఇవ్వడం నా గురుతర బాధ్యత అనుకున్నాను. "అమ్మా! వాండ్లకు మంచినీళ్లట!" అన్నాను. ఎవరూ లేకపోవడం చూసి.. "అయ్యో! నేను మడిగట్టుకొని ఉన్ననే! సరే.. అక్కడ నీళ్లకుండ ఉన్నది. అక్కడ్నే చెంబు ఉన్నది. సగం సగం ముంచి.. గ్లాసులల్ల పోసిస్తవా బిడ్డా!" అన్నది అమ్మ. అమ్మ మాట నెరవేర్చే పనిలో నీళ్లు ముంచి మోసుకెళ్లి ఇచ్చాను. "రెండు జాంబులు తీస్కరాపో!" అన్నాడొకాయన. వెళ్లి రెండు స్టీల్ గ్లాసులు తెచ్చాను. అది మొదలు.. నేను చెంబుల కొద్దీ నీళ్లు ముంచి అక్కడిదాకా వెళ్లడం, వాళ్లు గుటకాయ స్వాహా చేసి ఇవ్వడం. మళ్లీ వెళ్లడం! ఇవ్వడం! 'అయ్యో! బడికి పోయినా బాగుండె' అని మొదటిసారి అనుకున్నాను. చివరికి నీళ్లు మోసీ మోసీ నా కాళ్లు నొప్పి పుట్టినాయి. దాహం వేస్తుంది. నాన్నేమో నా వైపు చూట్టం లేదు. ఆఖరికి ఇక దప్పికి ఆగలేక ఓ గుంజకు చేరగిలబడి.. గ్లాసు తెచ్చుకునే ఓపిక కూడా లేక ఆ చెంబునే నోట్లో కుచ్చుకుని నీళ్లు గటగటా తాగాను. ఒకాయన చూడనే చూశాడు. "అయ్యో! చెంబు ఎంగిలి జేసినావే పిల్లా!" అని ఘోర అపరాధం జరిగినట్టు ఫీల్ అయ్యాడు.మల్లెపువ్వులాగా తెల్లని బట్టలేసుకున్న ఇంకొకాయన.. "శభాష్ బేటీ! మంచి పని జేసినవ్! అయినా అయిదేండ్ల చిన్నపిల్లతోటి మంచినీళ్లు తెప్పిచ్చుడు మనదే తప్పు!" అన్నాడు. నాకాయన బాగా నచ్చాడు. ఇంతలో నాన్న చూసి.. నా దగ్గర ఉన్న చెంబు తీసుకుని పక్కన పెట్టి, వేరే చెంబుతో వాళ్లకు నీళ్లు అందించాడు. ఇంతకీ అప్పుడు అందరూ మంచినీళ్లను గ్లాసు పైకిఎత్తి తాగేవారు తప్ప.. నోట్లోకి కుచ్చుకుని తాగేవారు కాదు. అది పెద్ద తప్పు అన్నమాట. మా ఇంటికి అప్పుడప్పుడూ గిర్దావర్లు వచ్చేవారు. వాళ్లకు కూడా తెగ మర్యాద చేసేవాడు నాన్న. అందులో ఒకాయన రహమాన్ సాబ్. ఈయనకు నిలువ పచ్చళ్లూ, రోటి పచ్చళ్లూ, పులిహోరా, పప్పుచారు లాంటివి చాలా ఇష్టం. ఎప్పుడు వచ్చినా మా ఇంట్లో ఇష్టంగా భోజనం



చేసేవాడు. మా నాన్న దగ్గరుండి ఆయనకు వడ్డన చేస్తుంటే.. "ఎందుకు గా తురకాయనకు నువ్వు ఒడ్డిచ్చుడు?! అన్ని అక్కడ పెడ్తె ఆయనే తింటడు గదా!?" అనేది నానమ్మ. నాన్నమాత్రం.. "గట్లుంటదా?! ఇంటికి ఒచ్చిన అతిథికి మర్యాద చేయొద్దా?!" అనేవాడు.

ఓసారి ఆయన మా ఇంటికి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. నాన్న ఎందుకో లోపలికి వెళ్లాడు. అటుగా వెళ్లిన నన్ను ఆయన దగ్గరికి రమ్మని పిలిచాడు. నేను అనుకోకుండా వెంటనే.. "వెవ్వెవ్వె!" అంటూ వెక్కిరించి, లోపలికి పరిగెత్తాను. నాన్న బయటికి వెళ్లాక ఆయన చెబుతాడేమోనని చాటుగా నిలబడి చూశాను. ఆయన నాన్నతో ఏమీ చెప్పలేదు. నాన్న లోపలికి వెళ్లగానే ఆయన మళ్లీ నా వైపు నవ్వుతూ చూశాడు. నేను మళ్లీ.. "వెవ్వెవ్వె!" అన్నాను. ఇలా ఎందుకో గానీ, ఆయన ఎప్పుడు ఇంటికి వచ్చినా.. నాకు కనిపిస్తే అలాగే వెక్కిరించేదాన్ని. ఒకసారి నాన్న చూసి నన్ను గట్టిగా మందలించాడు. "మాఫ్ కీజియే సాబ్! ఛోటీ బచ్చీ హైనా! కుచ్ నై జాన్తీ! గలత్ హొగయా!" అన్నాడు ఆయనతో. "ఫర్వానై! ఇస్‌మే గలత్ క్యాహై? బచ్చీ హై" అన్నాడు రహమాన్ సాబ్ నవ్వుతూ. అమ్మ లోపలికి పిలిచి నాకు క్లాసు పీకింది. ఆ తరువాత ఆయనెప్పుడు వచ్చినా.. నాకు కొన్ని చాక్లెట్లు ఇచ్చి, నాతో కబుర్లు చెప్పించుకునేవాడు.

చాలా ఏళ్ల తరువాత నేను బ్యాంక్‌లో సీఆర్ఓగా పనిచేస్తున్నప్పుడు.. ఏదో అకౌంట్స్ పని మీద వరంగల్ కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లాను. కలెక్టర్ గారిని కలిశాక, డీఆర్వో ఛాంబర్‌కు వెళ్లాను. ఆయనతో మాట్లాడుతుంటే, అక్కడే ఓ కుర్చీలో కూర్చున్నాయన నా వైపు తిరిగి.. "ఇప్పుడు కూడా అందర్నీ వెక్కిరిస్తున్నావా బేటీ!" అన్నాడు. 'ఈయనెవరు ఇలా అంటున్నాడు?' అనుకుని చూస్తే.. ఆయన రహమాన్ సాబ్!! "నువ్వు బ్యాంక్ ఆఫీసర్ అయినావంటే శానా సంతోషంగ ఉన్నది. పట్వారి సాబ్ ఎట్లున్నరు?!" అని అడిగారు. ఏమీ అర్థం కాకచూస్తున్న డీఆర్వో గారికి చెప్పారు.. "ఈమె చిన్నప్పుడు నన్ను బాగా వెక్కిరించేది. అఫ్‌కోర్స్ తనకప్పుడు ఐదారేళ్లు ఉంటాయి అంతే!" అని.

రహమాన్‌గారు డీఆర్వోగా చేసి రిటైర్ అయ్యారనీ, ఏదో పెన్షన్ పనిమీద వచ్చారనీ తెల్సింది. డీఆర్వో గారు మా ఇద్దరికీ కాఫీ తెప్పించారు. ఇంటికొచ్చాక నాన్నకు చెబితే.. ఎంత సంతోషించాడో! నిజంగా ఈ ప్రపంచం ఎంత పెద్దదో.. అంత చిన్నది కదా!